## 95. సవారీ లేదా వాహనంపై కూర్చున్నపుడు పఠించు దుఆ

٢٠٦- «بِسْمِ اللهِ، الْحَمْدُ لِلهِ ﴿سُبْحَٰنَ ٱلَّذِى سَخَّرَ
لَنَا هَٰذَا وَمَا كُنَّا لَهُۥ مُقْرِنِينَ ○ وَإِنَّآ إِلَىٰ رَبِّنَا لَمُنقَلِبُونَ﴾
الْحَمْدُ لِلهِ، الْحَمْدُ لِلهِ، الْحَمْدُ لِلهِ، اللهُ أَكْبَرُ، اللهُ
أَكْبَرُ، اللهُ أَكْبَرُ، سُبْحَانَكَ اللَّهُمَّ إِنِّي ظَلَمْتُ نَفْسِي
فَاغْفِرْ لِي، فَإِنَّهُ لَا يَغْفِرُ الذُّنُوبَ إِلَّا أَنْتَ».

**206.** బిస్మిల్లాహి అల్ హమ్దు లిల్లాహి, (సుబ్హానల్లదీ సఖ్ఖరలనా హాదా వమా కున్నా లహు ముఖ్రినీన వ ఇన్నా ఇలా రబ్బినా లమున్ ఖలిబూన) అల్హమ్దు లిల్లాహి, అల్హమ్దు లిల్లాహి, అల్హమ్దు

**లిల్లాహి, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, సుబ్హాన కల్లాహుమ్మ ఇన్నీ దలమ్‌తు నఫ్సీ ఫగ్ ఫిర్లీ, ఫ ఇన్నహు లా యగ్ ఫిరుద్ దునూబ ఇల్లా అన్త.**[1]

అల్లాహ్ పేరుతో ఈ వాహనాన్ని అధిష్టిస్తున్నాను, సమస్త స్తోత్రములు అల్లాహ్‌కే చెందును, పరమ పరిశుద్ధుడగు అల్లాహ్ ఈ వాహనాన్ని మాకు లోబరిచాడు వేము (అల్లాహ్ సహాయము లేకుండా) దీనిని లోబరుచుకోలేము నిశ్చయంగా వేమంతా మా ప్రభువు దగ్గరకు మరలిపోవలసి ఉంది. సమస్త స్తోత్రములు అల్లాహ్‌కే చెందును, సమస్త స్తోత్రములు అల్లాహ్‌కే చెందును, సమస్త స్తోత్రములు అల్లాహ్‌కే చెందును, అల్లాహ్ గొప్పవాడు, అల్లాహ్ గొప్పవాడు, అల్లాహ్ యే గొప్పవాడు, పరమ పరిశుద్ధుడవైన ఓ అల్లాహ్! నా ఆత్మకు నేనే అన్యాయం చేసుకున్నాను, నన్ను మన్నించు ఎందుకంటే నీవు తప్ప పాపాలను క్షమించే వాడవ్వడూ లేడు. (అబూదావూద్, తిర్మిదీ 3-156).

1. అబుదావూద్ 3/34, అత్తిర్మిదీ 5/501 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/156, సూరతుల్ జుఖ్రుఫ్ నుండి 13,14 రెండు ఆయతులు.